
www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 12 డిసెంబర్ 2022





దేశ సంపద కార్పొరేట్లకు పంపకం..!



బహిరంగ సభలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎ గపూర్

- కార్మికుల హక్కులు హరిస్తున్నారు
- సిఐటియు బహిరంగ సభలో ఎంఎ గపూర్ విమర్శ
- పట్టణంలో బారీ ప్రదర్శన

ప్రజాశక్తి - ఆత్మకూర్ అర్బన్

దేశ సంపదను కొల్లగొట్టి కార్పొరేట్లకు పంచడమేనా పనిగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ పనిచేస్తున్నారని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎస్ గపూర్ విమర్శించారు. ఆత్మకూరులో జరుగుతోన్న సిఐటియు జిల్లా మహాసభల ప్రారంభం సందర్భంగా ఆదివారం పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ వద్ద భారీ బహిరంగ సభ జరిగింది. . ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎ గపూర్ మట్లాడుతూ . సిఐటియు 11వ జిల్లా మహాసభలు ఆత్మకూరులో జరుపుకోవడం సంతోకరమన్నారు. రాష్ట్ర మహాసభలు జనవరి 2, 3 ,4 తేదీల్లో భీమవరంలో జరుగుతాయన్నారు. సిఐటియు అఖిల భారత మహాసభలు జనవరి 18 నుంచి 22 వరకు బెంగళూరులో జరుగుతా యన్నారు. ఆయా మహాసభల్లో వినాశకర మోడీ విధానాలను ఎలా తిప్పికొట్టాలనే దానిపై చర్చించబోతున్నామన్నారు. అమిత్‌షా గుజరాత్‌లో ఎన్నికల ప్రచారంలో తమను వ్యతిరేకించే వాళ్లను 2002లో గుణపాఠం చెప్పామని చెప్పారన్నారు. గుణపాఠం అంటే ఏమిటి? 2000 మంది మహిళలను ఊచకోత కోసి చంపడమా అని ప్రశ్నించారు. బిల్క్ ఇస్ బాన్ కేసు సుప్రీంకోర్టు నడుస్తుందన్నారు. బిల్ కిస్ బాన్ సాధారణ గహిణి అన్నారు. ఆమెపై హత్యాచారం చేసి ఆమె ఇంట్లో ఉన్నటువంటి కుటుంబ సభ్యులను చంపించారన్నారు. ఆ రకంగా దుర్మార్గం చేస్తే వాళ్లకు కోర్టు ఉరిశిక్ష విధించిందన్నారు. వాళ్లను ఇప్పుడు వదిలిపెట్టారని, వాళ్లందరికీ గుజరాత్ రాష్ట్రంలో సన్మానం చేయడం దుర్మార్గమన్నారు. ఇదే నా గుజరాత్ మోడల్ అని ప్రశ్నించారు. దేశమంతటా ఇలాంటి రౌడీ రాజ్యం నెలకొల్పుతామని చెప్పడమే గుజరాత్ సందేశం అని అనుకోవాల్సి వస్తుందన్నారు. ఈ నేపథ్యంలో లౌకిక శక్తులు మేల్కొనకపోతే ప్రమాదం పొంచి ఉందన్నారు. 2014 ఎన్నికల కంటే ముందు నరేంద్రమోడి తిరుపతికి వచ్చిన సందర్భంగా తనకు ఒక్క అవకాశం ఇస్తే నల్లధనాన్ని బయటకు తీసి ఒక్కొక్క ఇంటికి 15 లక్షల రూపాయలు పంపకం చేస్తానని చెప్పారన్నారు. తాను ప్రధాన మంత్రి అయిన వెంటనే ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తానని, ఆంధ్రప్రదేశ్ వెనకబడి ఉందని చెప్పారన్నారు. ఆ వాగ్దానాలన్నీ ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. ఎనిమిదేళ్ల పాలనలో ఎక్కడైనా ఉద్యోగాలు సష్టించి ఉంటే ప్రజలకు చెప్పాలని ఆయన విమర్శించారు. ఎప్పుడు లేని విధంగా నిరుద్యోగం ఈ భారత దేశంలో తాండవిస్తోందన్నారు. బిటెక్, ఎంటెక్, ఎంబిఎలు చేసినా ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్న స్థితిని గమనిస్తున్నా మన్నారు. స్కీమ్ వర్కర్లు , అంగన్‌వాడీ వర్కర్లు, ఆశా, మధ్యాహ్న భోజనం ఆరోగ్య మిషన్ లో ఏఎన్ఎంలు పనిచేస్తున్నారని, అనేక రకాల హెల్త్ వర్కర్లు పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వ స్కీముల్లో కోటి మంది ఉన్నారన్నారు. మోడీ ప్రభుత్వం వచ్చి ఎనిమిది సంవత్సరాలైనా మహిళలకు వేతనాలు పెంచకపోవడం దుర్మార్గమన్నారు. ధరల పెరుగుతున్న వేతనాలు మాత్రం పెంచకపోవడంతో కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయన్నారు. నరేంద్రమోడీ విధానాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాల్లో కార్మిక, కర్షకులు ఏకమవ్వాలన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ మాట్లాడుతూ అనేక సామాజిక ఉద్యమాలకు ఆత్మకూరు నిలయంగా నిలిచిందన్నారు. అటువంటి ఆత్మకూరు పట్టణంలో సిఐటియు జిల్లా మహాసభలు జరగడం గర్వకారణంగా ఉందన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను ప్రయివేటీకరిస్తే కార్పొరేట్ శక్తులకు సంపదను దోచిపెడుతుందని విమర్శించారు. కష్ణపట్నం థర్మల్ విద్యుత్ కేంద్రం, విశాఖ స్టీల్ ప్లాంట్ వంటి వంటి సంసథలను కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతుందన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శివప్రసాద్ మహాస భలను జయప్రదం చేసినటువంటి కార్మికులకు ఉద్యోగ సంఘాలకు పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రెహనా బేగం , శ్రామిక మహిళా సంఘం జిల్లా కార్యదర్శి అన్నపూర్ణమ్మ , సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ ,మాదాల వెంకటేశ్వర్లు , నాయ కులు కొండ మూరి హజరత్తయ్య , సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, రైతు సంఘం నాయకులు మూలి వెంగయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సందాని , ఆత్మకూరు నాగయ్య , కౌలు రైతు సంఘం నాయ కులు గంట లక్ష్మీపతి , లక్కు కష్ణ ప్రసాద్ , సిపిఎం నాయకులు ఎం నాగేంద్ర , ఆళ్ల హజరత్తయ్య , మహేష్ , ఐద్వా నాయ కురాలు గుల్జార్ బేగం , పద్మ , లక్ష్మమ్మ బాలాజీ ఉన్నారు.

కార్మికుల భారీ ర్యాలీ

సిఐటియు 11వ మహాసభల సందర్భంగా ఆదివారం ఆత్మకూరు పట్టణంలో కార్మికల భారీ ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనను మాజీ శాసనసభ్యులు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ. గపూర్ ఆర్‌టిసి బస్టాండ్ వద్ద ప్రారంభించారు. ప్రదర్శనకు భారీ ఎత్తున ఉద్యో, కార్మికులు హాజరయ్యారు. అంగన్‌వాడీ, ఆశ స్కీమ్ వర్కర్లు, ఎలక్ట్రిసిటీ , బీడీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, ఎపిఎస్‌బిసిఎల్ ఎంఎల్ కార్మికులు , హమా లీలు, ఆర్‌టిసి, మధ్యాహ్నం భోజనం వర్కర్లు, యుటిఎఫ్, విఆర్‌ఎల సంఘం, సిఐటియు అనుబంధం సంఘాల నుంచి పెద్దఎత్తున కార్మికులు ర్యాలీలో పాల్గొన్నారు. బిఎస్‌ఆర్ సెంటర్‌వర్, సత్రం సెంటర్, మున్సిపల్ బస్టాండ్ మీదుగా ర్యాలీ సాగింది. ఈ ర్యాలీలో కార్మికులు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని నినాదాలు చేశారు. ర్యాలీలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రుజ అజయ్ కుమార్, అధ్యక్షుడు టివివి ప్రసాద్ , జిల్లా ఉపాధ్యక్షుడు శివప్రసాద్ , కొండమూరి హజరత్తయ్య , చంద్ర రాజగోపాల్ , శ్రామిక మహిళా జిల్లా కార్యదర్శి అన్నపూర్ణమ్మ , అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రెహనా బేగం, నెల్లూరు నగర మాజీ వైస్ చైర్మన్ మాదాల వెంకటేశ్వర్లు , వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మంగలి పుల్లయ్య పాల్గొన్నారు



ఆత్మకూరు పట్టణంలో సాగుతున్న కార్మికుల భారీ ప్రదర్శన దృశ్యం

అమ్మయ్యా...ఊపిరి పీల్చుకున్న రైతులు..!

- నీళ్లలో నారుమళ్లు
- సంగం వద్ద భారీగా వరద నీరు
- ఎఎస్‌పేటలో చెరువుకు గండి
- కందుకూరులో శనగకు నష్టం
- కలెక్టర్ పెన్నా వరద పరిశీలన
- రెండు రోజుల తరువాత నష్టం అంచనా -జెసి



పెన్నా వరద నీటిని పరిశీలిస్తున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

'మండూస్' తుఫాన్ ప్రమాదం తప్పడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. వర్షం కారణంగా అక్కడక్కడా స్వల్పంగా పంట నష్టం జరిగింది. నెల్లూరు జిల్లాలోని నారుమళు, నార్లు దెబ్బతిన్నాయి. ప్రస్తుతం నీరు ఉండడంతో మరో 24 గంటల వరకు పరిస్థితి చెప్పలేమని వ్యవసాయశాఖ అధికారులు చెపారు. సోమశిలకు వరద నీరు వచ్చింది,. రెండు గేట్లు ఎత్తి 19.610 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. కలెక్టర్ చక్రధర్‌బాబు పెన్నా వరదను పరిశీలించారు. పోలాల్లో నీరు ఉంది, నీటి ప్రవాహం 24 గంటల ముగిసిన తరువాత అంచనా వేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఉదయగిరి, వరికుంటపాడు కందుకూరు ప్రాంతాల్లో కందులు, పోగాకు, మినుము పంటలు దెబ్బతిన్నాయి.

' మండూస్' తుపాన్ భయం నుంచి ఇప్పుడిప్పుడే జిల్లా రైతులు, ప్రజలు కోలుకుంటున్నారు. వాతావరణ కేంద్రం ప్రమాద హెచ్చరికలు చేయడంతో అందరూ భయపడ్డారు. తుపాన్ శ్రీహరికోట– చెన్నెయ్ మధ్య తీరం దాటింది. దీని ప్రభావం వల్ల ఉమ్మని జిల్లాలోని గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి, నాయుడపేట ప్రాంతాల్లో నష్టం జరిగింది. జిల్లాలో పెద్దగా నష్టం జరగలేదు. ప్రస్తుతం వర్షం నిలిచిందని, అక్కడక్కడా నీరు నిల్వ ఉండడంతో నష్టం అంచనా వేయడం లేదని, 24 గంటల తర్వాత పరిశీలిస్తామని జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్ తెలిపారు. సోమశిల ప్రాజెక్టుకు వర్షపు నీరు చేరుతోంది. ఆదివారం సాయంత్రం ఎగువ ప్రాంతం నుంచి 27,174 క్యూసెక్కులు నీరు ఇన్‌ఫ్లో ఉండగా అధికారులు రెండు గేట్లు ద్వారా 19.610 క్యూసెక్కులు బయటకు విడుదల చేస్తున్నారు. ఇతర కాలువులు,ద్వార సంగం బ్యారేజ్ వద్దకు 75 వేల క్యూసెక్కులు నీరు వచ్చి చేరుతోందని అధికారులు చెపారు. కలెక్టర్‌చక్రధర్‌బాబు పెన్నా బ్యారేజ్ వద్ద వరద ప్రవాహాన్ని పరిశీలించారు. అధికారులకు సూచనలు ఇచ్చారు. కోవూరు ,విడవలూరు, సంగం ప్రాంతాల్లో చేపలు, రోయ్యల చెరువుల్లో నీరు చేరింది. చెరువులన్నీ నీటితో నిండిపోయాయి. వర్షాలు మళ్లీ కురిస్తే తెగిపోయే ప్రమాదం ఉంది. అందుకు సంబందించి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా వ్యాపితంగా నారుమళ్లు, నారు వేశారు. చెరువుల క్రింద నీరు చేయడంతో నష్టం జరిగిందా ? లేదా ? అనే విషయం తెలియడం లేదు. ప్రసుతం నారుమళ్లకు పెద్దగా నష్టం లేదని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. ఒక వేళ దెబ్బతిన్నా సబ్సిడీ విత్తనాలు మంజూరు చేస్తామన్నారు. ఏఎస్‌పేట మండలంలో చెరువుల తెగింది. సంగం వద్ద పిరమణ వద్ద నారాపేరు రోడ్లు మీద ప్రవహిస్తుంది. చెన్నవరప్పాడు వద్ద నీరు ప్రవహిస్తుంది. మత్స్యకారులు పరిస్థితి దారుణంగా ఉంది. ఇప్పటికే పది రోజుల నుంచి వేటకు వెళ్లడం లేదు. ఇప్పుడు మరో పది రోజులు వేట చేసే పరిస్థితి కనిపించడం లేదు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందలేదని తెలుస్తోంది. తుఫాన్ గండం తప్పినా ఆదివారం జల్లులు జల్లులుగా వర్షం కురుస్తునే ఉంది.

నెల్లూరు చట్టుపక్కల ప్రాంతాల్లో వర్షం పడుతూనే ఉంది. కందుకూరు ప్రాంతంలో వేరుశనగ పంట దెబ్బతింది. ఎడిఎ ఎం.శేషగిరి మండలం లోని మహాదేవపురంలో వర్షాలకు దెబ్బతిన్న శనగ పంట పొలాలను పరిశీలించారు. మాండూస్ తుఫాన్ వల్ల కురిసిన వర్షాలకు కందుకూరు సబ్ డివిజన్ పరిధిలో సుమారు 984 హెక్టార్లలో ఇటీవల విత్తనం వేసిన శనగ పైరు దెబ్బతినే అవకాశమున్నట్లు తెలిపారు. మండలంలో 610 హెక్టార్లు , వలేటివారిపాలెం లో 294 హెక్టార్లు , లింగసముద్రం మండలం లో 80 హెక్టార్లు శనగ పైరు కు నష్టం వాటిల్లి నట్లు ప్రాథమిక నివేదిక ప్రభుత్వానికి పంపినట్లు ఆయన తెలిపారు .నష్ట పరిమితిని అంచనా వేసి 33 శాతం కన్నా ఎక్కువ నష్టపోయిన రైతులకు సబ్సిడీ తో శనగ విత్తనాలు సరఫరా చేసేందుకు ప్రతిపాదనలు పంపనునన్నట్లు తెలిపారు. జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్ వ్యవసాయ అధికారులతో మాట్లాడి పరిస్థితిని ఎప్పటి కప్పుడు సమీక్షిస్తున్నారు. రెండు రోజుల తరువాత నష్టం అంచనా వేయిస్తామని ఆయన తెలిపారు.



మహాదేవపురంలో వేరుశనగ పంటను పరిశీలిస్తున్న అధికారులు

తుపాన్ బాధితులకు భోజన ఏర్పాట్లు

ప్రజాశక్తి -కందుకూరు :తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు కందుకూరు పట్టణం 1వ వార్డు ఎస్టీ కాలనీని వరద నీరు ముంచెత్తింది. ఇళ్లలోకి నీళ్లు రావడంతో రెండు రోజుల నుంచి కాలనీవాసులు కనీసం వంట చేసుకోవడానికి కూడా అవకాశం లేక ఇబ్బంది పడుతు న్నారు. కందుకూరు నియోజవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు సూచన మేరకు ఆదివారం పార్టీ నాయకులు కాలనీకి వెళ్లి బాధితులను పరామర్శించారు. వారికి భోజనం వసతి కల్పిస్తామని భరోసా ఇచ్చారు. కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాలనీవాసులకు భోజనం వసతి ఏర్పాటు చేశారు. దాదాపు 250 మందికి సరిపడా ఆహార పదార్థాలను పార్టీ నేతలు తీసుకువెళ్లి కాలనీవాసులకు అందజేశారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు తుమాటి ప్రసాద్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పులి నాగరాజు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు వేణు, 32 వ వార్డు అధ్యక్షుడు ముప్పవరపు వేణు పాల్గొన్నారు.



-పేదలకు భోజన వడ్డిస్తున్న టిడిపి నాయకులు

'రాళ్లపాడు'కు భారీగా వరద నీరు

నీటి మట్టం 19.3 అడుగులు


ప్రజాశక్తి -కందుకూరు : నియోజకవర్గంలోని రాళ్లపాడు జలాశయానికి వరద నీరు భారీగా చేరుతున్నాయి. ఆదివారం మధ్యాహ్నానికి 19.3 అడుగులు నీటి నిల్వ నమోదైంది. మన్నేరు, సోమశిల ఉత్తమ కాలువ నుండి సుమారు ఆరు వందల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వాటర్ ప్రాజెక్టు లోకి వస్తుంది. భారీ వర్షాలు నేపథ్యంలో ఇన్ ఫ్లో వాటర్ పెరిగి రిజర్వాయర్ నిండే అవకాశం ఉంది. రిజర్వాయర్ వద్ద అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి అధికారులు కోరారు. కందుకూరు ప్రాంతంలోని చెరువులు , వాగులు, వంకలు వర్షం నీటితో కళకళలాడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం కలిగింది. కందుకూరు డివిజన్లోని ఏడు మండలాలలో ఆదివారం 444.2మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. వలేటివారిపాలెం మండలంలో 71.4ఎంఎం, కందుకూరు మండలం 87.2ఎంఎం, లింగసముద్రం మండలం 65.2ఎంఎం, గుడ్లూరు మండలం 40.2ఎంఎం, ఉలవపాడు మండలం 6.3మిల్లీమీటర్లు, కొండాపురం మండలం 59.2ఎంఎం, వరికుంటపాడు మండలం 57.2మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నడంతో ఇప్పటికే సాగుచేసిన మినుము, పొగాకు, మిర్చి పంటల తో పాటు వేరుశనగ దెబ్బతింది. నష్టపోయిన రైతులు లబోదిబోమంటున్నారు.



కుప్పకూలిన రైస్ మిల్లు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మాండూస్ తుపాన్ ప్రభావంతో అర్ధరాత్రి కురిసిన భారీ వర్షాలకు, వీచిన బలమైన గాలులకు ఓ బాయిల్డ్ రైస్ మిల్లు కుప్పకూలింది. సుమారు రూ. 80 లక్షల విలువైన మిషనరీ ధ్వంసమైనట్లు యజమాని వారిది రెడ్డి మురళిధర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ మండలం అల్లీపురం ప్రాంతంలోని శ్రీ లక్ష్మీ రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్లు శనివారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షం, వేగంగా వీచిన పెను గాలులకు ఒక్కసారిగా కుప్పకూలింది. సుమారు రూ. 70 లక్షల విలువైన డ్రయ్యర్, మరో 10 లక్షల రూపాయలు విలువైన ఎలివేటర్ ధ్వంసమైందని మురళిధర్ రెడ్డి తెలిపారు. మిల్లులో 20 మంది వరకు సిబ్బంది ఉంటారని, తెలిసింది.అయితే ప్రమాదం సంభవించిన సమయం అర్ధరాత్రి కావడం, కూలీలు లేకపోవడంతో ప్రాణాపాయం తప్పినట్లయిందని తెలిపారు.



జిల్లాలో 18 సెం.మీ వర్షపాతం

ప్రజాశక్తి-నెల్లూరు

మాండూస్ ప్రభావంతో జిల్లాలోని 38 మండలాల్లో సగటున 18 సెం.మి వర్షపాతం నమోదు కాగా అత్యధికంగా మనుబోలు, ముత్తుకూరు, వెంకటాచలం మండలాల్లో 28 సె.మి వర్షపాతం నమోదైందని కలెక్టర్ చక్రధర్‌బాబు తెలిపారు అత్యల్పంగా కలిగిరి మండలంలో 7 సెం.మీల వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. ఆదివారం ఆయన నగరంలోని పెన్నా బ్యారేజీని సందర్శించారు. ా క్రస్ట్ గేట్ల ద్వారా సముద్రంలోకి విడుదల చేస్తున్న వరద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. తెలుగుగంగ ప్రాజెక్టు సిఇ హరినారాయణ రెడ్డి సోమశిల ప్రాజెక్టు, సంగం బ్యారేజిల ద్వారా విడుదలైన వరద నీటి ప్రవాహాన్ని గురించి వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తుఫాను నేపథ్యంలో జిల్లాలో అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ఎటువంటి ప్రాణనష్టం లేకుండా నివారించగలిగామన్నారు. తుఫాను కారణంగా జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఇరిగేషన్ శాఖ అధికారులు వరద నీటి ప్రవాహన్ని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, ఇతర శాఖల సమన్వయంతో ధీటుగా ఎదుర్కొన్నామన్నారు. ఎన్ డి ఆర్ ఎఫ్ నుండి రెండు బందాలు, ఎస్ డి ఆర్ ఎఫ్ నుండి ఒక బందం సహాయంతో రిస్క్యు ఆపరేషన్స్ నిర్వహించామన్నారు. దాదాపు 2800 మంది లోతట్టు ప్రాంతాల ప్రజలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శిబిరాలకు తరలించి అన్ని రకాల సదుపాయాలు కల్పించామన్నారు. మత్స్యకారులు సముద్రం లోకి వెళ్ళవద్దని, 12 తేదీ అర్ధరాత్రి వరకు నిషేధాజ్ఞలు అమలులో ఉన్నాయన్నారు. వ్యవసాయానికి సంబంధించి దాదాపు 5 వేల హెక్టర్లలో నారుమడి దశలో వరిపంట దెబ్బతిన్నట్లు గుర్తించామన్నారు. అవసరాన్నిబట్టి 80 శాతం సబ్సిడీ పై విత్తనాలు సరఫరా చేస్తామన్నారు. ఆర్‌బికెల్లో ఇప్పటికే విత్తనాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. పంట నష్టం జరిగిన వారికి నష్టపరిహారం అందించేందుకు కూడా చర్యలు తీసుకుంటామన్నారు.



'సోమిశిల' నుంచి నీరు విడుదల

సోమశిల ప్రాజెక్టు నుంచి 38 వేల క్యూసెక్కుల వరదనీరు దిగువకు విడుదల చేశామని, వరద ఉధృతి దష్టిలో ఉంచుకొని లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశామన్నారు. జిల్లాలోని 780 చెరువులు నిండాయని, రాబోయే వ్యవసాయ సీజన్ కు పుష్కలంగా నీరు లభిస్తుందన్నారు. ఆర్‌డిఓ మలాల్, ఇరిగేషన్ ఎస్ఇ కృష్ణమోహన్ తదితరులున్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్లు పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు :ఎపిదక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ డైరెక్టర్ టెక్నికల్ నందిమండలం వెంకట సుబ్బరాజు ఆదివారం నగరంలోని దర్గామిట్ట, అంబాపురం ప్రాంతంలోని కొత్తూరు విద్యుత్తు సబ్‌స్టేషన్లను పరిశీలించారు. సబ్‌స్టేషన్లలోని ఏప ఫీడర్లకు ఎంత లోడ్ వస్తుంది, ఏ విధంగా బ్యాలన్స్ చేస్తున్నారో సిబ్బందిని అడిగి తెలుసుకుని పలు సూచనలు ఇచ్చారు. అదే సమయంలో విద్యుత్తు సబ్‌స్టేషన్లలోని బ్రేకర్స్ ఎలా పనిచేస్తున్నాయో పరిశీలించారు. దర్గామిట్ట ఫీడర్ బ్రేక్ డౌన్ కావడానికి గల కారణాలు ఏమిటని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గాంధీ నగర్ కు వెళ్లి 33 కె.వి లైన్ ఎందుచేత బ్రేక్ డౌన్ అయిందని నగర ఎఇ , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ లను ప్రశ్నించి వివరణ తీసుకున్నారు. బ్రేక్ డౌన్ అయ్యేందుకు ప్రధాన కారణమైన కవర్డ్ కండక్టర్ ను పరిశీలించి వెంటనే దానిని మార్చాలని ఆదేశించారు.స్టోర్స్ కు ఫోన్ చేసి గాంధీనగర్ విద్యుత్తు సబ్‌స్టేషన్ సిబ్బందికి ఎంత మేరకు కవర్డ్ కండక్టర్ కావాలో వెంటనే ఇవ్వాలని ఎస్. ఈ.కి ఆదేశాలు జారీ చేశారు. ఎడూరు హెచ్‌టి సర్వీస్‌కు విద్యుత్తు సరఫరా చేసే 33 కె.వి లైను, పాటురు లైన్ బ్రేక్ డౌన్ కారణంగా సిబ్బంది చేస్తున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ ప్రాంతంలో బ్రేక్ డౌన్ అయిన వెంటనే సిబ్బంది స్పందించి సమస్యను పరిష్కరించి సకాలంలో విద్యుత్తు పునరుద్ధరణ చేసినందుకు సిబ్బందిని అభినందించారు. సూపరింటెండింగ్ ఇంజనీర్ బి.వెంకట సుబ్బయ్య ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ సోమశేఖర్ రెడ్డి,విజయ కుమార్ రెడ్డి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్, వెంకటేశ్వర్లు అసిస్టెంట్ ఇంజనీర్స్ పాల్గొన్నారు.

పొంచి ఉన్న వ్యాధులు

అప్రమత్తంగా ఉండాలి : డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి-నెల్లూరు :తుఫాను కారణంగా తాగు నీరు కలుషితం అయ్యే ప్రమాదం ఉందని, ప్రజలు దీనిని గుర్తించి ప్రతి ఒక్కరు కాచి చల్లార్చిన నీటిని తాగాలని, క్లోరినేషన్ చేసిన నీటిని తీసుకోవడం ఆరోగ్యకరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం. పెంచలయ్య పేర్కొన్నారు. ఆదివారం ఈ మేరకు పత్రికలకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తుఫాను ప్రభావంతో వాతావరణం లో మార్పులు చోటు చేసుకొని చలిగాలులు ఎక్కువగా ఉన్నందువలన వద్ధులు, చిన్నారులు, బాలింతలు, గర్భవతులు ,అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఆరోగ్యనియమాలు పాటించాలన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీరు కలుషితం కావడం వలన నీళ్ళ విరోచనాలు, అతిసారవ్యాధి, టైఫాయిడ్, కామెర్లు, మొదలగు అంటువ్యాధులు వ్యాప్తి చెందేందుకు అవకాశాలు అధికంగా ఉంటాయన్నారు.

తుపాన్ బాధితులను ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక 30 వ డివిజన్ మల్లయ్యగుంట గిరిజన కాలనీ, శ్రామిక నగర్, వైయస్సార్ నగర్ ప్రాంతాలలో సిపిఎం రూరల్ కమిటీ ఆదివారం పర్యటించింది. మాండౌస్ తుఫాను కారణంగా ఇండ్లలోనికి నీరు చేరి ఉండటాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ఈ ప్రాంతంలో కాలనీలో ముంపుకు గురవుతున్నాయి గత మూడు రోజులుగా ఈ ప్రాంత ప్రజలు బిక్కు బిక్కుమంటూ ప్రాణాలు అరచేత పెట్టుకుని విషపురుగులు మధ్య జీవనం సాగిస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి శాశ్వత పరిష్కారం ప్రాతిపదికన నిధులు కేటాయించి వర్షం నీరు పోయే విధంగా కాలవలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు కండె కోటేశ్వరరావు, కొత్తూరు శాఖ కార్యదర్శి కయ్యం, రామకోటి నగర్ శాఖ కార్యదర్శి రహీం, ఆటో కార్మిక సంఘం కార్యదర్శి హమీద్ పాల్గొన్నారు



30వ డివిజన్‌లో పర్యటిస్తున్న సిపిఎం నాయకులు

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-నెల్లూరు

టి.ఎన్.ఎస్.ఎఫ్. రాష్ట్ర కార్యదర్శి కనుపూరు సుకేష్ వర్ధన్ రెడ్డి, వారి మిత్రబందం సుమారు 100 మందిని నగర శాసనసభ్యులు డాక్టర్ పి.అనీల్‌కుమార్ యాదవ్ సమక్షంలో వైసిపి పార్టీలో చేరారు. ఆదివారం నగరంలోని ఇస్కాన్ సిటీ నందు గల నగర శాసనసభ్యులు డాక్టర్ పి. అనీల్ కుమార్ స్వగహంలో ఆయన సమక్షంలో పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని, అలాగే ప్రతిఒక్కరూ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని తెలిపారు. పార్టీలో సోము, తరుణ్, గుణ, శ్రీకాంత్, స్రవంత్, తదితరులు చేరగా, ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వేనాటి శ్రీకాంత్ రెడ్డి, వై.ఎస్.ఆర్.సి.పి. విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు జి.శ్రావణ్ కుమార్, వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రావెల్ మాఫియాను కట్టడి చేయాలి : జనసేన

ప్రజాశక్తి -పొదలకూరు

పొదలకూరు పంచాయతీ పరిధిలోని చిట్టేపల్లి తిప్పను గ్రావెల్ మాఫియా తవ్వేస్తుందని జనసేన సర్వేపల్లి నియోజకవర్గ ఇన్ చార్జ్ నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆరోపించారు. ఆదివారం పొదలకూరు పంచాయతీ పరిధిలోని చిట్టేపల్లి తిప్పపై జరుగుతున్న గ్రావెల్ అక్రమాలను, నాయకులతో కలిసి స్వయంగా ఆయన పరిశీలించారు. సురేష్ నాయుడు మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తవ్వకాలు చేపట్టడాన్ని ఆయన ఖండించారు. సర్వేపల్లి ఎంఎల్ఎగా నియోజకవర్గ ప్రజలు రెండు సార్లు మంత్రి కాకాణిని గెలిపిస్తే ఆయన ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. గ్రావెల్ మాఫియాకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట జనసైనికులు సుధాకర్, గంటా పవన్, వెంకయ్య, శ్రీహరి, శ్రీకాంత్, జగదీష్, వంశి పాల్గొన్నారు.



నేలకొరిఇన వరినాట్లు

దెబ్బతిన్న వరినాట్లు

ప్రజాశక్తి -పొదలకూరు : పొదలకూరు, చేజర్ల మండలాల్లో గత రెండు రోజులుగా మాండస్ తుపాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు వరి నాట్లు దెబ్బతిన్నాయి. మండలంలో నావూరు– నావూరుపల్లి మధ్య నావూరు పెదవాగు పొంగి ప్రవహిస్తున్న కారణంగా సమీపంలోని వరి నాట్లలో నీళు నిలిచిపోయాయి. వాగు కారణంగా నావూరు, నావూరుపల్లి ,చెన్నారెడ్డిపల్లి మూడు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. చేజర్ల మండ లంలో నల్లవాగు పొంగి ప్రవహిస్తున్న కారణంగా యనమదల, నాగుల వెల్లటూరు గ్రామాల్లో వరి నాట్లలోకి నీరు చేరడంతో అవి చెరువులను తలపిస్తున్నాయి.

సినీదర్శకుడు మహేష్‌చంద్‌కు సన్మానం

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక జాకీర్‌హుస్సేన్ నగర్ ప్రాంతంలోని ఎస్‌విఆర్ హైస్కూల్‌లో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమానికి ప్రముఖ సినీ దర్శకుడు మహేష్‌చంద్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖ సినీ దర్శకుడు మహేష్ చంద్‌ను పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె. మురళీమోహన్ రాజు సన్మానించారు. ఈ సందర్భంగా కె.మురళీమోహన్‌రాజు మాట్లాడుతూ ప్రేయసి రావే, అయోధ్య రామయ్య, చెప్పాలని ఉంది, జోరుగా హుషారుగా, ఒక్కడే, హనుమంతు, ఆలస్యం అమతం, రెడ్ అలెర్ట్ వంటి పలు చిత్రాలకు మహేష్ చంద్ దర్శకత్వం వహించారన్నారు. ఒక్క తెలుగులోనే కాకుండా పలు తమిళ్, కన్నడ, మలయాళం చిత్రాలకు దర్శకత్వం వహించారన్నారు. ఎస్.వి.ఆర్.స్కూల్ కరెస్పాండెంట్ అందే శ్రీనివాసులు మాట్లాడుతూ మర్యాద పూర్వకంగా మా స్కూలుకు రావడం ఎంతో సంతోషం, భవిష్యత్తులో మరెన్నో విజయవంతమైన చిత్రాలు తీయాలనీ కోరారు. అనంతరం మహేష్ చంద్ ను సత్కరించారు. ఈకార్యక్రమంలో దర్శకుడు వై.వి. రమణా రెడ్డి, ప్రిన్సిపాల్ బి.రమేష్ బాబు, బి.రమా, అందే రాము తదితరులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న దృశ్యం

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-సీతారామపురం

ప్రభుత్వ భూములు, స్థలాలు, కాలువలు, చెరువులను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని శ్రీ ప్రగతి డెవలప్‌మెంట్ సొసైటీ డైరెక్టర్ బొగ్గవరపు రత్నం కోరారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన మాట్లాడుతూ సీతారామపురంలో అలుగు పోరంబోకు, చెరువులోని కొంత స్థలాన్ని కొందరు కబ్జాదారులు ఆక్రమించుకుని యథేచ్ఛగా అందులో శాశ్వత నిర్మాణాలు, షెడ్లు వేసుకొని వాటిని వ్యాపారస్తులకు బాడుగకు ఇచ్చి వేలాది రూపాయలను పోగేసుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని, ఇది చాలా అన్యాయమని ప్రభుత్వ భూములు స్థలాలు ప్రభుత్వానికే చెందాలన్నారు. ప్రధానంగా ఇరిగేషన్, ఆర్‌అండ్‌బి, రెవెన్యూ, పంచాయితీ రాజ్ అధికారులు ఈ ఆక్రమణల గురించి ఏమాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఎవరైనా అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పుడు మాత్రం నోటీసులు ఇస్తున్నామని చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నారే తప్ప ఆ దిశగా కొనసాగడం లేదన్నారు. బస్టాండ్ కూడలి నుండి ఉదయగిరి వెళ్లే మార్గం వైపు అలుగు కాలువ పైన పలు నిర్మాణాలు ఆక్రమించుకొని నిర్మించినా ఎవరికీ పట్టలేదని, అలుగు ఆక్రమణపై ఇటీవల జిల్లా ఇరిగేషన్ అధికారులు పరిశీలించారని తెలిపారు. అలుగు ఆక్రమణకు గురైందని నిర్ధారించి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఒ, తహశీల్దార్‌ను ఆదేశించినా చర్యలు తీసుకున్న పాపాన పోలేదన్నారు. కనీసం చెరువును సైతం పలువురు ఆక్రమించుకొని పంటలు పండించుకున్నా ఖండించలేని పరిస్థితి ఉందన్నారు. అలుగు కాలువ వెంబడి ఆక్రమణలు పెరిగిపోయాయని, రోడ్డు వెంబడి కూడా ఎక్కడ కాసింత స్థలం దొరికినా పాగా వేస్తున్నా అధికారులు చూస్తూ మిన్నకుండి పోవడానికి గల కారణాలు తెలియడం లేదన్నారు. ఉదయగిరి రోడ్డులోని శ్మశాన స్థలం కూడా ఆక్రమణకు గురైనా వాటి గురించి రెవెన్యూ, ఆర్‌అండ్‌బి అధికారులు పట్టించుకోవడం లేదని అదేవిధంగా అలుగు కాలువ వెంబడి నిర్మాణాలు ఎక్కువ అవుతున్నా ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని తెలిపారు. ఒక్కొక్కటిగా అలుగు కాలువలోకి నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ఈ ఆక్రమణల వల్ల కాలువలు చిక్కిశల్యం అవుతూ వరదల సమయంలో నీరు సాఫీగా వెళ్లే పరిస్థితి లేకుండా పై ప్రాంతాలు జలమయమయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అయా శాఖల ఉన్నతాధికారులు స్పందించి చెరువులు, కాలువలు, రహదారి వెంబడి గల ప్రభుత్వ భూమి, శ్మశానం వాటిక భూముల ఆక్రమణలను తొలగించి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

రిజర్వేషన్ల సాధనకు పోరాడాలి



ప్రజాశక్తి-కావలి : అగ్రవర్ణ ప్రభుత్వాలు అన్యాయంగా తొలగించిన బలిజ, కాపు కులాల బి.సి. రిజర్వేషన్లను సాధించుకునేందుకు కాపు, బలిజ, ఒంటరి కులాల ప్రజలందరూ కలిసి కట్టుగా పోరాడాలని కావలి కాపు, బలిజ సంక్షేమ సంఘం అధ్యక్షులు తోట వెంకట శేషయ్య పిలుపునిచ్చారు. ఆదివారం సంఘ కార్యాలయంలో 2023 సంవత్సరం సంఘం క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బలిజ, కాపులను సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా ఎదగనీయకుండా రెడ్ల ప్రభుత్వాలు అణచివేతకు గురిచేశాయని విమర్శించారు. నేటి జగన్ ప్రభుత్వం కూడా అదే దారిలో పయనిస్తుందని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వం కాపులకు ఇచ్చిన రుణాలను రద్దు చేసి, బలిజల ఆర్థికస్థితిపై చావుదెబ్బకొట్టారన్నారు. ప్రతిభ గల కాపుబిడ్డల విదేశీ విద్యకు ఇచ్చే ప్రభుత్వ ప్రోత్సాహకాలను కూడా ఆపివేశారన్నారు. స్థానిక వైసిపి నాయకత్వం అధిక సంఖ్యాకులైన బలిజలను అణగదొక్కేందుకు దురుద్దేశంతో స్థానిక పదవులన్నీ రెడ్డి కులస్తులకే కట్టబెట్టారని ఆరోపించారు. వైసిపి పాలనలో బలిజల ఎదుగుదల ప్రశ్నార్థకమైందన్నారు. కనుక రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీని గెలిపించుకుని రిజర్వేషన్లను సాధించుకునేందుకు కలిసిరావాలని పిలుపునిచ్చారు.

ప్రమాదకరంగా ట్రాన్స్ ఫార్మర్

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండల పరిధిలో ఉన్న వరికుంటపాడు గ్రామంలో బిసి హాస్టల్ ప్రహరీ ఆవరణలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు ఎటువంటి కంచె నిర్మించకుండా వదిలి వేయడంతో విద్యార్థులకు ప్రమాదకరంగా మారింది. ఎన్నిసార్లు మండల విద్యుత్ ఎఇకి, హాస్టల్ వార్డెన్ ఫిర్యాదు చేసిన కూడా పట్టించుకోలేని పరిస్థితి నెలకొంది. ఆదివారం మధ్యాహ్నం ఎపి కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం మండల అధ్యక్షులు సిహెచ్ వెంకట్ మోహన్, వైస్ ప్రెసిడెంట్ డి మహేష్ తుపాన్ హెచ్చరికల కారణంగా బిసి హాస్టల్‌ను పరిశీలించారు. తదుపరి హాస్టల్ మెయిన్ గేట్ నుండి హాస్టల్ లోపలికి వెళ్లే దారిని పరిశీలించి ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ఒక ట్రాక్టర్ కంకర కూడా వేసుకోలేని పరిస్థితిలో ఉన్నారని ఆయన విలేకరులకు తెలిపారు.

మాజీ సైనికుడి కుటుంబానికి పరామర్శ



ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ కొత్తూరు గ్రామంలో ఇటీవల గుండె పోటుతో మరణించిన మాజీ సైనికుడు సహదేవరెడ్డి కుటుంబ సభ్యులను ఆదివారం జనసేన కావలి ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి తండ్రి మాజీ సైనికులు డానియల్ రెడ్డి అడుగుజాడల్లో సహదేవరెడ్డి నడిచేవారని, సామాజిక స్పృహ కలిగిన వ్యక్తి అని కొనియాడారు. అలాంటి వ్యక్తిని కోల్పోవడం నిజంగా బాధాకరమన్నారు. ఆయనతోపాటు జిల్లా కార్యదర్శి సమ్మెన వెంకటసుబ్బయ్య, మండల అధ్యక్షులు షేక్ నూరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలి

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం ఎ గఫూర్ డిమాండ్



ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ గఫూర్

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులకు మంచి చేయడం కంటే నష్టమే ఎక్కు చేసేలా వ్యవహరిస్తోందని, కార్మికుల హక్కులను కుదిస్తూ తీసుకున్న లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించు కోవాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.గఫూర్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని త్రికోటేశ్వర కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేటర్ల కోసం బ్యాంకులు దివాలా తీసే విధంగా బిజెపి ప్రభుత్వం అప్పులు ఇస్తుందని తెలిపారు. కార్మిక హక్కులను కాలరాస్తూ లేబర్ కోడ్‌లను చేసిందన్నారు. ఈ లేబర్ కోడ్‌లపై పార్లమెంటులో చర్చ చేయకుండా, ట్రేడ్ యూనియన్లతో చర్చించకుండా, బ్రిటీష్ కాలం నుండి ఏదైతే కార్మిక వర్గానికి ఉన్న రాయితీలు ఉన్నాయో వాటిని తొలగించి, ఒకరకంగా ఆధునిక బానిసలుగా కార్మికులను మార్చి వేస్తుందని దుయ్యబట్టారు. కాబట్టి లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని తాము బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామ న్నారు. అయితే అంత సులభంగా నరేంద్ర మోడీ ఒప్పుకుంటాడని తాము భ్రమ పడటం లేదని, ఏప్రిల్‌లో దేశవ్యాప్తంగా ఉండే లక్షల మంది కార్మికులు ఢిల్లీ నగరంలో పెద్దఎత్తున ఆందోళన చేయబోతు న్నామని తెలిపారు. తమ డిమాండ్ ఏమిటంటే కార్మికులకు అనుకూలంగా ప్రభుత్వం వ్యవహరించాలని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వంలో స్కీం వర్కర్లు కోటి మందికి పైగా ఉన్నారని, వారికి ఒక్క రూపాయి కూడా జీతం పెంచలేదని విమర్శించారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బిజెపి చెప్పులు కాలుపెట్టి నడుస్తున్నాడు తప్ప ఆయన బాధ్యతాయుతంగా లేరని తెలిపారు. ఈ రాష్ట్రంలో 50 లక్షల మంది అసంఘటిత కార్మికులు ఉన్నారని, 20 సంవత్సరాల నుండి వేతనాల్లో సవరణ లేదన్నారు. ధరలు విపరీతంగా పెరిగి పోతున్నాయి. ప్రభుత్వం పట్టించు కోవడం లేదని తెలిపారు. గతంలో చంద్రబాబు నాయుడును కూడా కోరామని, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన మొదటిలోనే ఆయనను కలిస్తే, వారం రోజుల్లోనే వేతన కమిటీ వేస్తామని తెలిపారు. ఇప్పుడు మూడున్నర సంవత్సరం అయినా.. కమిటీ వేయలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆరోజు అంగన్‌వాడీలకు తెలంగాణలో కంటే రూ.1000 ఎక్కువ ఇస్తానని తెలిపారు. ఇవాళ తెలంగాణలో రూ.13000 వేతనం ఇస్తున్నారని, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం రూ.11 వేలు మాత్రమే అని తెలిపారు. తెలంగాణ కంటే రూ.2వేలు వెనక ఉన్నారని ఈ విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల డబ్బులు రూ.1200 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం దొంగతనం చేసిందన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఉపయోగించాల్సిన సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం ఖజానాలో కలుపుకోవడం దుర్మార్గమన్నారు. తాము తిరిగి కట్టమని అడుగుతున్నామని తెలిపారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ వాళ్లకు సమాన పనికి సమాన వేతన ఇవ్వాలన్నారు. సుప్రీంకోర్టు ను తీర్పులు అమలు జరపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ డిమాండ్లను సాధించుకునేందుకు వేల సంఖ్యలో ప్రజలను సమీకరించి అసెంబ్లీని ముట్టడించి, జగన్మోహన్‌రెడ్డి కళ్లు తెరిపిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్, అధ్యక్షులు టివివి ప్రసాద్ పాల్గొన్నారు.

విపత్తులలో ప్రభుత్వ సాయమేదీ..?



ప్రజాశక్తి-అల్లూరు

గత రెండు నెలల నుండి రాష్ట్రంలో విపత్తులు సంభవిస్తూ ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు, తుపానులు సంభవిస్తూ ప్రజలను అతలాకుతలం చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ సాయం ఏది అంటూ దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆదివారం మండలంలోని పలు ముంపు గ్రామాలను పరిశీలించి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు, గిరిజనులు భారీ వర్షాలకు దుర్భర పరిస్థితి అనుభవిస్తున్నారని కనీసం వారిని పట్టించుకునే నాథుడే కరువయ్యారని తెలియ జేశారు. ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన పాలకులు సాయమందించడంలో పూర్తిగా విఫలమయ్యారని దుయ్యబట్టారు. ఒక్కొక్క కుటుంబానికి రూ.3వేల ఆర్థికసాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న జగన్మోహన్ రెడ్డికి పేద ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఆదుకోవాలని తెలియజేశారు. కేవలం ఎస్‌సి, ఎస్‌టి, బిసిలను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకొని వదిలేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పూటగడవక పస్తులుంటూ అనేక ఇక్కట్లు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు ప్రభుత్వ భరోసా ఎక్కడా అంటూ నిలదీశారు. ఇకనైనా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే స్పందించి వాలంటీర్ల ద్వారా సాయం అందించాలని సూచించారు.

అభ్యుదయవాది రామశేషయ్య మరణం



ప్రజాశక్తి-నెల్లూరు

మనుబోలు మండలం మడమనూరు గ్రామస్తులు పముజుల రామశేషయ్య (88) ఆదివారం వేకువజామున చనిపోయారు. ఆయన ప్రముఖ అభ్యుదయవాది, సిపిఐఎం అభిమాని, డాక్టర్ జెట్టి శేషారెడ్డి ట్రస్ట్‌కు వచ్చి ట్రస్ట్ కార్యకలాపాలు విచారించి రూ.5 లక్షలు విరాళం అందజేశారు. మడమనూరు గ్రామంలోనూ అనేక సేవా కార్యక్రమాలకు విరాళాలు ఇచ్చిన దాత. ఆయన మరణానికి, కుటుంబ సభ్యులకు సిపిఎం నేతలు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, ట్రస్ట్ చైర్మన్ చంద్ర రాజగోపాల్, ట్రస్ట్ కోశాధికారి శాఖమూరి భోగేశ్వరరావు, చేనేత జిల్లా కన్వీనర్ కటికాల వెంకటేశ్వర్లు, డాక్టర్ శేషారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ కమిటీ సభ్యులు సంతాపం తెలియజేశారు.



సిపిఎం నేతకు పరామర్శ

ప్రజాశక్తి-బిట్రగుంట : మాజీ మండల సిపిఎం కార్యదర్శి కాకుమాని చిన్న వెంకయ్య ఇటీవల ఆరోగ్యం బాగాలేక ఇంటికే పరిమితమైన ఆయనను మండల సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య, సిఐటియు మండల కార్యదర్శి చల్ల నరహరి, టిడిపి మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకుడు లేళ్లపల్లి సుధీర్‌బాబులు ఆదివారం ఆయన నివాసానికి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య, చల్ల నరహరి, మాలేపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేసిన వ్యక్తిని గ్రామంలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని సమస్యలను పరిష్కారానికి కృషి చేశారని, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వాడని, ఆయన ఆరోగ్యం కోవాలని ప్రార్థిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు లేళ్లపల్లి మధు, కుమార్తెలు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

విద్యుత్‌శాఖలో నష్టంపై నివేదిక

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రకృతి వైపరీత్యాల వల్ల విద్యుత్ శాఖలో జరిగిన నష్టంపై నివేదిక తయారు చేస్తున్నట్లు ఎస్ఇ బి.వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో వీచిన గాలుల కారణంగా 11 కెవి లైన్లు దెబ్బతినడం, విద్యుత్తు పోల్స్ పడిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసం కావడం తదితర కారణాలతో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. అయితే ఇటువంటి ఇబ్బందులన్నింటినీ అధిగమించేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధం చేసుకొని విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిందన్న సమాచారం అందుకున్న వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలు ఇబ్బందులు పడకుండా విద్యుత్తు సరఫరాను పునరుద్ధరణ చేసేందుకు ఎటువంటి చర్యలు తీసుకున్నారో ఆయన మాటల్లో...

విద్యుత్ ఎస్ఇ బి.వెంకటసుబ్బయ్య



ముఖాముఖి

ప్రశ్న. మాండూస్ తుపాను కారణంగా విద్యుత్తు శాఖకు ఎంత మేరకు నష్టం చేకూరింది. విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడిన సమయంలో తక్షణమే స్పందించి కరెంట్ సరఫరా పునరుద్ధరణ చేసేందుకు ఎన్ని బృందాలు పనిచేశాయి..?

జవాబు. మాండూస్ తుపాను కారణంగా విద్యుత్తు శాఖకు సుమారుగా రూ.1.55 కోట్ల మేరకు నష్టం వాటిలింది. తుపాన్ కారణంగా విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలిగిన వెంటనే స్పందించి సరఫరాను పునరుద్ధరణ చేసేందుకు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 42 బృందాలను సిద్ధం చేశాం. ఈ సిబ్బంది సమిష్టి కృషితోనే విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఎర్పడినప్పటికీ సకాలంలో స్పందించి ప్రత్యామ్నాయన ఏర్పాట్లు చేసి ప్రజలకు యథాతథంగా విద్యుత్‌ను సరఫరా చేశాం. జిల్లాలో 46 మండలాల్లో 854 గ్రామాల్లో 11 కెవి లైన్లు దెబ్బతిన్నాయి. అంతే కాకుండా 454 ఎల్‌టి పోల్స్ గాలికి వరిగిపోయాయి. 153 ట్రాన్స్‌ఫార్మర్లు క్రిందపడ్డాయి. తుపాన్ కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిన సమయంలో సమాచారం తెలుసుకొనేందుకు జిల్లాలోని 6 డివిజన్స్‌లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేశాం. కావలి డివిజన్‌లో, నాయుడుపేట డివిజన్‌లో, ఇందుకూరుపేట సబ్ డివిజన్ లో, నగరంలో కొత్తూరు ప్రాంతంలో, గాంధీనగర్‌లో, కోవూరు, పేడూరు తదితర ప్రాంతాల్లో విద్యుత్తు పోల్స్, ట్రాన్స్‌పార్మర్లు నేలకొరిగాయి. మరి కొన్ని ప్రాంతాల్లో బ్రేక్‌డౌన్ సమస్య ఏర్పడింది. వెంటనే సిబ్బంది స్పందించి సమస్యను పరిష్కరించి విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ చేశారు.

ప్రశ్న. ఈ తుపాన్ కారణంగా జిల్లాలోని ఏయే డివిజన్లలో విద్యుత్ సంస్థకు ఎంత మేరకు నష్టం చేకూరింది.? అంచనాలు వేయడం పూర్తి చేశారా..?

జవాబు. తుపాన్ కారణంగా విద్యుత్ శాఖకు ఎంత మేరకు నష్టం చేకూరిందో ఒక నివేదిక తయారు చేస్తున్నాం. అంచనాలు ఇంకా పూర్తి కాలేదు. పూర్తి స్థాయిలో అంచనాలు వేసేందుకు ఒకటి, రెండు రోజులు సమయం పడుతుంది. ఇవ్వటి వరకు అధికారులు, సిబ్బంది వేసిన ప్రాథమిక అంచనాల మేరకు రూ.1.55 కోట్ల మేరకు నష్టం చేకూరిందని గుర్తించాం. కావలి డివిజన్ పరిధిలో రూ.44 లక్షల మేరకు, గూడూరు డివిజన్ పరిధిలో రూ.54 లక్షల మేరకు, నాయుడు పేట డివిజన్ పరిధిలో రూ. 17 లక్షల మేరకు, రూరల్ పరిధిలో రూ.28 లక్షల మేరకు, నగర పరిధిలో రూ.7 లక్షల మేరకు ఆత్మకూరు డివిజన్ ప్రాంతంలో రూ.5 లక్షల మేరకు నష్టం చేకూరినట్లు ప్రాథమిక అంచనాల్లో గుర్తించాం.

ప్రశ్న. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా నాణ్యతతో కూడిన కరెంట్ సరఫరా చేసేందుకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు..? ప్రమాదాల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకున్నారు..?

జవాబు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం ఏర్పడకుండా వినియోగ దారుడికి నాణ్యతమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు 33 కెవి లైన్లు, 11 కెవి లైన్లు నిరంతరం పెట్రోలింగ్ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నాం. ఎక్కడైనా విద్యుత్తు లైన్లను చెట్టుకొమ్మలు తగులుతుంటే గుర్తించి తొలగించేందుకు చర్యలు తీసుకుంటు న్నాం. విద్యుత్తు సబ్‌స్టేషన్ల పరిధిలోని ప్రతి ట్రాన్స్‌ఫార్మర్లు మైంటెన్స్ విధిగా చేస్తున్నాం. అంతే కాకుండా విద్యుత్తు శాఖలో పనిచేస్తున్న అసిస్టెంట్ ఇంజనీర్లు ఫీల్డ్‌లోకి వెళ్లి వాస్తవ పరిస్థితులను గుర్తించే విధంగా చర్యలు తీసుకున్నాం. వినియోగదారులకు డిజిటల్ చెల్లింపు పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నాం. విద్యుత్తు ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలి. లూజ్ లైన్స్ ఉంటే వెంటనే సరిచేస్తున్నాం. ట్రాన్స్ ఫార్మర్ల వద్ద డ్యామేజ్ అయిన కండక్టర్లు ఉంటే వాటిని గుర్తించి వాటి స్థానంలో కొత్త కండక్టర్లను ఏర్పాటు చేస్తున్నాం.

ప్రశ్న. జగనన్న కాలనీలకు ఉచితంగా విద్యుత్తు సర్వీసులు అందజేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు జిల్లాలో అమలు అవుతున్నాయా..?

జవాబు. ప్రభుత్వ సూచనల మేరకు జగనన్న కాలనీలకు ఉచితంగా సర్వీసులు అందజేస్తున్నాం. సర్వీసు వైర్, బోర్డు సంస్థ ఉచితంగా పంపిణీ చేస్తుంది. ఎక్కడైనా ఈ పనులు జరిగే సమయంలో సిబ్బంది అలసత్వం వహించినా, అక్రమాలకు పాల్పడినా తమకు తెలియజేస్తే చర్యలు తీసుకుంటాం. నేరుగా కాకపోయినా టోల్ ఫ్రీ నెంబర్1912 కు ఫిర్యాదు చేయవచ్చు. ఇక పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ విద్యుత్ సర్వీసులు డిసెంబరు 31వ తేదిలోగా మంజూరు చేసేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నాం. విద్యుత్తు సంస్థకు రావాల్సిన రెవెన్యూ బకాయిలు వెంటనే వసూలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం.

పంట పొలాల్లో సిపిఎం నాయకుల పరిశీలన

ప్రజాశక్తి-కోవూరు



తుపాను ధాటికి దెబ్బతిన పంట పొలాలను ఆదివారం కోవూరు, పాటురు పంచాయతీ సిపిఎం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా గండవరపు శేషయ్య మాట్లాడుతూ పంట కాలువలు పూడిక సక్రంగా తీగిపోవడంతో అకాల వర్షాలకు రైతుల వరి నాట్లకు మునక ఏర్పడిందన్నారు. గతంలోని ప్రభుత్వాలు రైతులకు గ్రామసభలు ఏర్పాటు చేసి రైతు ఇబ్బందులు పైన అధికారులతో చర్చించి నిధులు కేటాయించి వర్షాకాలానికల్లా పంట కాలువలు శుభ్రం చేసేవారని తెలిపారు. ఇప్పుడున్న ప్రభుత్వం నేనే రాజు నేనే మంత్రిని అన్న చందంగా, పంటకాలవలు పూడిక తీయడం మర్చి పోయిందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం శ్రద్ధ వహించి యుద్ధపాది పదికిన కాలువలు నీరు పోయే విధంగా సమగ్ర ప్రణాళికతో పూడికి తీయించి రైతులను ఆదుకోవాలని కోరారు. విజయ్ కుమార్, జానకి రామ్, సురేష్, శ్రీనివాసులు, వెంకటరమణయ్య, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

చెరువు ఎగువ కాలువకు గండి



ప్రజాశక్తి-మర్రిపాడు : మాండూస్ తుపాన్ ప్రభావంతో ఎడతె రిపిలేకుండా కురిసిన వర్షాలకు మండలంలోని నందవరం చెరువు ఎగువ కాలువకు గండి పడింది. దీనితో బొగ్గేరు, అడవుల్లో నుండి చిన్న కాలువల ద్వారా భారీగా చెరువుకు వచ్చు వర్షపు నీరు వృథాగా పోతుండడంతో గమనించిన మేకల కాపరులు స్థానిక సర్పంచ్ రామ్మోహన్‌కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన సర్పంచ్, ఇరిగేషన్ ఎఇ యాసిన్, స్థానికులు జెసిబి సహాయంతో గండిని పూడ్చారు.

11వ సిఐటియు జిల్లా మహాసభలు

ఆత్మకూరు పట్టణంలో జరుగుతున్న 11వ సిఐటియు జిల్లా మహాసభలకు ప్రజలు భారీగా పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యులుగా సిఐటియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి పాల్గొని జ్యోతిని అందుకున్నారు. అంగన్‌వాడీ, ఆశా, భ.ని.కా., విద్యుత్, విఆర్ఎ, తదితర యూనియన్ సంఘాల నాయకులు పాల్గొని ఎర్రజెండా చేతపట్టి, నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు.



మహాసభలకు ముస్తాబైన త్రికోటేశ్వర కళ్యాణమండపం



జ్యోతిని స్వీకరిస్తున్న గఫూర్



ర్యాలీలో పాల్గొనేందుకు తరలివచ్చిన నాయకులు



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



ర్యాలీలో పాల్గొనేందుకు వచ్చిన అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు



మహాసభలో పాల్గొన్న నాయకులు కార్మికులు

జిల్లాలో తుపాను బీభత్సం

శాశ్వత పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని నేలటూరు పంచాయతీ సర్వరాబాద్ ఎస్‌సి కాలనీ వాసులు వర్షాలు అంటే భయం గుప్పెట్లో జీవిస్తున్నారు. వర్షాలు కురవగానే గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారి చినుకు పడితే చిత్తడిగా మారి గుంతలు బురదతో ఇబ్బందులు వారికి వర్ణనాతీతంగా గ్రామస్తులు బయటకు రావాలన్నా అనేక ఇబ్బందులు పడుతున్న దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా విద్యార్థులు వృద్ధులు చిన్న పిల్లలు ఆ మార్గంలో రావాలంటే భయపడాల్సిన దుస్థితితో ఎక్కడ జారిపడతామని భయం గుప్పెట్లో ఇళ్ల నుంచి బయటకు రావడం మానుకుంటున్న ఇళ్లకే పరిమితమయ్యారు. దీనిపై పలుమార్లు పంచాయతీ అధికారులకు సర్పంచ్‌కి గ్రామస్తులు విన్నవించుకున్నా ఫలితం శూన్యం. ఇలా తమను ఎన్ని రోజులు ఈ ఇబ్బందుల్లో వదిలేస్తారని, తమను పట్టించుకోరా.. రోడ్లను బాగు చేయరా.. అని తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ రోడ్లకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆ కాలనీవాసులు కోరుతున్నారు.

ముంపు గ్రామాల్లో తహశీల్దార్ పర్యటన

ప్రజాశక్తి-అల్లూరు

మాండూస్ తుపాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆదివారం తహశీల్దార్ చెంచయ్య మండలంలోని పలు ముంపు గ్రామాలను పరిశీలించారు. ఈ మేరకు ఆయన చింతగుంట, చాకిరేవు గుంట కొండాయగుంట, వుడ్‌హౌస్ పేట, తూర్పు గోగులపల్లి పంచాయతీ పరిధిలో చంద్రశేఖరపురం తదితర గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. ప్రధానంగా చంద్రశేఖరపురం గ్రామానికి చెందిన గిరిజనుల ఇళ్ల వద్దకు నీరు చేరుకోవడంతో వెంటనే వారితో సంప్రదింపులు జరిపి పునరావాస కేంద్రానికి తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ గ్రామస్తులకు ధైర్యం చెప్పి సమీపంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో అన్ని ఏర్పాట్లు చేశామని వివరించారు. అలాగే ప్రతి గ్రామాన్ని సందర్శించి వారి బాగోగులు తెలుసుకున్నట్లు, ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే తెలియజేయాలని కోరారు.

నిండుకుండల్లా చెరువులు

ప్రజాశక్తి బిట్రగుంట

మండలంలో మొత్తం 16 పంచాయతీలు అందులో రెండు మేజర్ పంచాయతీలు ఉన్నాయి. 16 పంచాయతీలో ఉన్న చెరువులు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నిండుకుండలా మారాయి. మేజర్ పంచాయతీలో ఒకటైన విశ్వనాథరావుపేట పంచాయతీ కోరుపల్లి చెరువు కడనూతల చెరువు కలిసిపోయాయి. ఇదే వర్షం కొనసాగితే చెరువు కట్టలు తెగి పొలాలపై పడే అవకాశం ఉంది. అధికారులు గుర్తించి చెరువులో నీళ్లను దిగువకు విడవాలని ప్రజలు కోరుతున్నారు. 2008 సంవత్సరంలో కురిసిన భారీ వర్షాలకు నాగులవరం చెరువు కట్టకి బోగోలు చెరువుపై పడటంతో రైల్వే ట్రాక్ కింద ఉన్న పిల్లర్లు సహా కొట్టుకొని పోయాయి. అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బిట్రగుంటకు వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మండలంలో రైతులు వేసిన నారుమళ్లు మొత్తం నీట మునిగాయి. ఇదేవిధంగా వర్షం కొనసాగితే నార్లు దెబ్బ తినే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మాండూస్ తుపాను కారణంగా కురిసిన భారీ వర్షాలు మండలం లోని పలు వాగులు, అలుగు వాగులు పొంగి రోడ్డుపై ప్రవహిస్తున్నాయి. దాంతో యాత్రాస్థలమైన ఎఎస్‌పేటకు, ఆత్మకూరు-ఎఎస్‌పేట మార్గంలో రాకపోకలు నిలిచి పోయాయి. బస్సులు లారీలు తదితర భారీ వాహనాలు తప్ప స్కూటర్లు ఆటోలు నిలిచిపోయాయి. దాంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రాజవోలు చెరువు అలుగుపై వేసిన మట్టికట్ట భారీ వర్షానికి కొట్టుకొని పోయింది. దాంతో నిండుకుండలా ఉన్న చెరువు నీరు కలుజు వాగు ద్వారా పంట పొలాలను ముంచుతూ అనుమసముద్రం చెరువుకు చేరాయి. ఆ చెరువు అలుగుద్వారా ఉధృతంగా అనుమసముద్రం వరి నాట్లను నీట ముంచాయి. అనుమ సముద్రంలో వందలాది ఎకరాల్లో నాటి ఉన్న వరినాట్లు సైతం నీట మునిగాయి. కేవలం సోమశిల అధికారుల ముందు చూపు కొరవడం వల్లే ప్రస్తుత పంటలు మునగ అధికంగా జరిగిందని ఆయా గ్రామాల్లో రైతులు వాపోతున్నారు. ఎఎస్‌పేట-ఆత్మకూరు మార్గంలో ఉన్న ఆర్‌అండ్‌బి రోడ్డు సపట పై వరద నీరు మూడు అడుగుల మేర పారుతుంది. దాంతో చిన్న వాహనాలు రాకపోకలు నిలిచి పోయాయి. అదేవిధంగా కొండమీద కొండూరు వద్ద మూడు వాగులు ఉధృతంగా కలిసి ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అత్యవసర పరిస్థితులు ఏర్పడిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల ఆ గ్రామానికి సిమెంట్ రోడ్డు నిర్మాణం సైతం కోట్లాది రూపాయలు తో నిర్మించారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలో తుపాను ముప్పుతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు అన్నదాతలు బోరున విలపిస్తున్నారు. తుపాను గండం తీరం దాటిన వర్షాలు ఆగకపోవడంతో అన్యాయమై పోయామని బోరోనా వెలపిస్తున్నారు. ఆదివారం మండల వ్యవసాయ అధికారి వేణుగోపాలరావు ఆయా గ్రామాల్లో పర్యటించి సుమారు 1000 ఎకరాలు వేసిన పంట నీట మునిగిందని అలాగే 100 ఎకరాల నారుమళ్లు దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనా వేశామని పేర్కొన్నారు. మాండూస్ తుపానుకు ముందు వేసిన రైతులు చాలామంది భారీగా నష్టపోయారని విచారం వ్యక్తం చేశారు. సంబంధిత నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని అన్నారు.

చెన్నకేశవ ఆలయంలో వర్షపు నీరు

ప్రజాశక్తి-కొడవలూరు

బుచ్చిరెడ్డిపాలెం మండలం పెద్దూరు హరిజనవాడలో సుమారు 120 సంవత్సరాలు చరిత్ర కలిగిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో మాండూస్ తుపాన్ ప్రభావంతో కురిసిన వర్షానికి ఆలయంలో వర్షపు నీరు చేరి గర్భగుడిని తాకాయి. పూజారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వర్షాలు కురవటం వల్ల రోడ్లు ఎత్తు అవడం వల్ల లోపల వర్షపు నీరు అంతా గుడి లోపలికి గర్భగుడిదాకా వర్షపు నీరు వస్తుందని తెలిపారు.